కర్నూలు | నంద్యాల

వార్త

11 సెప్టెంబర్ 2025 గురువారం పేజీలు 4


# దేశపురోగతికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మార్గదర్శకం కీలకం

**: నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు శుభాకాంక్షలు**



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి**

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎన్‌డిఏ అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్‌కు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ రాజకీయాల్లో అత్యున్నత స్థానం గల ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ రాధాకృష్ణన్‌నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడి దూరదృష్టి, ఆత్మనిర్బర భారత్ లక్ష్య సాధనలలో ఉపరాష్ట్రపతి కీలకపాత్ర పోషిస్తారని విశ్వసిస్తున్నారన్నారు. భారతదేశం అంతర్జాతీయ వేదికలపై మరింత గౌరవాన్ని సంపాదిస్తుందని అన్నారు. ప్రజల ఆశయాలు విలువలను ప్రతిబింబిస్తూ దేశంలో ప్రజాస్వామ్య పునాదులను బలపరిచే విధంగా రాధాకృష్ణన్ కృషిచేస్తారని ఆకాంక్షించారు. దేశంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, అభివృద్ధి అందించే దిశగా ఉపరాష్ట్రపతి మార్గదర్శనం వెలకట్టలేనిదని అభిరుచిమధు తెలిపారు. బిజెపి కేంద్రమంత్రివర్గం, రాష్ట్రనాయకత్వం చూపిస్తున్నమార్గంలోనే ఉపరాష్ట్రపతి కూడ దేవాన్ని కొత్తశిఖరాలకు చేర్చుతారన్నారు. దేశం సర్వాంగసుందరంగా, ఆత్మనిర్బరంగా ఎదగాలని కోరుకుంటున్నానని అభిరుచి మధు అన్నారు.

## మానవత్వం లేని.. కూటమి సర్కార్

**- ఒకోక్క కుటంబానికి రూ.50 వేలు ఇవ్వాలి**

**ఆస్పరి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిగలి గ్రామంలో గత నెల 20న ఆరు మంది విద్యార్థులు నీటి కుంటలో పడి చనిపోతే కూటమి ప్రభుత్వానికి మానవత్వం కూడా లేదని ఆలూరు నియోజకవర్గం బూషినే విరూపాక్షి మండిపడ్డారు. బుధవారం చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించి ఒకోక్క కుటంబానికి రూ.50 వేలు చొప్పున రూ.3 లక్షలు నగదు ఆర్థిక సహాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం మానవత్వం లేకుండా చూస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అనుకుంటున్నారు తప్ప అవి ఏమాత్రం ప్రజలకు అందడంలేదని, తాను స్వయాన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడితే ఆయన నాకు చెప్పింది ఏమంటే మేము రిపోర్ట్ అంతా పైకి పంపించాము అన్నారే తప్ప భాధిత కుటుంబాలకు ఇంత వరకు ఎలాంటి భరోసా కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ద్వారా ఆరు మంది విద్యార్థుల కుటుంబాలకు సహాయం అంధించేంత వరకు నేను పోరాడుతునే ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఎంపిటీసి రాధాకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసు మహానంది, జిల్లా యూత్ కార్యదర్శి మసాల ప్రకాఆష్, సోసైటి మాజీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, పంచాయితీరాజ్ వింగ్ జిల్లాల కార్యదర్శి హరికృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, రామాంజనేయులు, శివానంద, దత్తాత్రేయరెడ్డి, వెంకట్‌రెడ్డి, తెవుల ప్రకాష్‌యాదవ్, తిమ్మనాయుడు, మురళీమోహన్, ప్రభాకర్‌రెడ్డి, మునిస్వామి, సర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లి రైతులను ఆదుకునేందుకు.. ప్రభుత్వం చర్యలు

- **ఆరబెట్టిన ఉల్లికి గిట్టుబాటు ధర కల్పిస్తాం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా**
- **ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్‌వాడీ కేంద్రం, మనగ్రోమోర్ కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్**
- **రైతులకు సక్రమంగా యూరియాను అందించాలని ఆదేశించిన కలెక్టర్**





**దేవనకొండ, సెప్టెంబరు10, ప్రభాతవార్త;**

ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆరబెట్టిన ఉల్లిని మార్కెట్‌యార్డుకు తీసుకొస్తే గిట్టుబాటు ధర కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మండలకేంద్రమైన దేవనకొండ, ఈదులదేవం బండ గ్రామంలో పర్యటించారు. ఈదుల దేవరబండ గ్రామంలోని ఉల్లి రైతులతో మాట్లాడారు. ఉల్లి పంట సాగు, అమ్మకాల గురించి రైతులను ఆరా తీశరు. ఉల్లికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర అందిస్తోందన్నారు. రైతులు ఉల్లిని ఆరబెట్టి గ్రేడింగ్ చేసుకుని మార్కెట్‌యార్డుకు తీసుకురావాలన్నారు. నాణ్యత బాగుంటే రూ.12ల కంటే ఎక్కువ ధర రావొచ్చని, పచ్చిగా ఉన్నా, గ్రేడింగ్ చేయని ఉల్లి దూర ప్రాంతాలకు వెళ్లేలోపు చెడిపోతుందన్నారు. మహారాష్ట్ర, పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లలో ఉల్లి పంట బాగా పండడం వల్ల మన ఉల్లికి మంచి ధర రావడం లేదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కేజీ చొప్పున కొంటుందన్నారు.

**- రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి**

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా ఏఓ ఉషారాణిని ఆదేశించారు. దేవనకొండలోని మన గ్రోమోర్ యూరియా ఔట్‌లెట్‌ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగనన్‌ఆడీ కేంద్ర్నాన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్‌తనిఖీ చేశారు. మన గ్రోమోర్ యూరియా ఔట్‌లెట్లలో యూరియా సరఫరా, స్టాకు లభ్యత, పంపిణీ విధానాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్‌లను పరిశీలిస్తూ ఈ నెలలో ఎన్ని బస్తాల యూరియా సరఫరా చేశరని వివరాలను షాపు యజమానిని అడిగి తెలుసుకున్ననరు. ఎలాంటి పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఒకేసారికాకుండా ఖరీఫ్‌కు సంబంధించి యూరియా ఇప్పుడు తీసుకోవాలని, రబీ సీజన్‌కు యూరియా మరలా వస్తుందని రైతులకు అవగాహన కల్పించాలని ఏఓను ఆదేశించారు.

**- రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలి**

రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ రంజిత్‌బాషా వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద ఎన్ని ఓపీ కేసులు రిజిస్టర్ అయ్యాయని వైద్య సిబ్బంది ఆరా తీశారు. ప్రస్తుతం వర్షాకాలం కావంతో సీజనల్ వ్యాధులు ఎక్కువైనందున రోగులకు సరైన వైద్యం అందించాలని, ఇందుకు సంబంధించిన రిజిస్టర్‌లు మెయింటైన్ చేయాలన్నారు. క్యాజువాలిటీలో వైరల్ ఫీవర్‌తో అడ్మిట్ అయిన 7వ తరగతి విద్యార్థికిఅందిస్తున్న వైద్యసేవల గురించి కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆరా తీశారు. వైద్యులు ఏవిధంగా వైద్యం అందిస్తున్నారని కలెక్టర్ బాలుడి తండ్రిని అడిగి తెలుసుకున్నారు.

**- అంగన్‌వాడీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**

అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చాలా శుభ్రంగా మెయింటైన్ చేస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశరు. ఇదేవిధంగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారు, మంచి పౌష్టికాహారం అందిస్తున్నారా లేదానని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రంగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**- పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

ఈ విద్యా సంవత్సరంలో పదిలో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. క్రమశిక్షణతో..

• వివరాలు 2లో

## స్థలం పరిశీలన..

**: గ్రామాలలో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంటు**

**కర్నూలు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

"అందరికి ఇల్లు" పథకం కోసం బస్తిపాడులో స్థల పరిశీలనలో భాగంగా జి.ఓ. ఎంఎస్. నంబర్. 23, ప్రకారం తేది 27.01.2025, రెవిన్యూ (లాండ్స్ 1) డిపార్టుమెంటు ప్రకారము గ్రామాలలో 3.00 సెంట్లు మరియు అర్బన్ లో 2.00 సెంట్ల ప్రకారం స్తలము ఇచ్చు విషయమై బస్తిపాడు గ్రామము, కల్లూరు మండలము నకు సంబందించిన గ్రామ కొత్త లేఔట్ ను, జిల్లా కలెక్టర్ బి నవ్య మరియు ఆర్డీవో సందీప్ కుమార్, ఎమ్మార్వో ఆంజనేయులు, ఆర్ఐ రంగస్వామి, వీఆర్వో రామకృష్ణ విలేజ్ సర్వేయర్ శబరి, మండల సర్వే సుధాకర్ స్థలం పరిశీలించారు. సదరు లేఔట్ విషయమును జాయింట్ కలెక్టర్ త్వరితగతిన పూర్తి చేసి అర్హులయిన వారికి పట్టాలు మంజూరు చేయవలసినదిగా అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బస్తిపాడు గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలతో కూడా మాట్లాడారు. కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు మాట్లాడుతూ లేఔట్ ను త్వరగా పూర్తి చేసి అర్హులయిన గ్రామ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని ఉన్నతాధికారులకు తెలిపారు.



## రాక్ గార్డెన్‌ను అభివృద్ధి చేస్తాం..

**: ఓర్వకల్లులో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**





**కర్నూలు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రఖ్యాత రాక్ గార్డెన్ అద్భుత ప్రకృతి సౌంద ర్యానికి ఆలవాలంగా నిలుస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అనంతపురం నుండి విజయవాడ వస్తూ మార్గమధ్యలో కర్నూలు చేరుకున్న మంత్రి దుర్గేష్ ఫ్లైట్ కు సమయం ఉండటంతో సమీపంలోని ఓర్వకల్లు రాక్ గార్డెన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శంగా రాక్ గార్డెన్ ను కలియ తిరిగారు. హరిత రిసార్ట్స్ ను, హరిత రెస్టారెంట్ ను పరిశీలించారు. అక్కడి అధికారులతో, సిబ్బందితో వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో ప్రధానంగా కర్నూలు పరిసర ప్రాంతాల్లో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో రాక్ గార్డెన్ ఒకటని అన్నారు. ఇక్కడ సహస సిద్ధమైన కొండల మధ్య ఉన్న రాతివనం, చెరువు, లక్షల ఏళ్ల క్రితం ఏర్పడ్డ వివిధ ఆకృతులతో కూడిన రాళ్ల పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. ఓర్వకల్లులో హరిత రిసార్ట్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇక్కడి సహజ సిద్ధ నిర్మాణాలు, కట్టడాలు రాష్ట్ర గొప్పతనాన్ని చాటి చెబుతున్నాయన్నారు. ఓర్వకల్ ఎయిర్ పోర్టుతో స్థానిక పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం పెరిగిందన్నారు. ప్రపంచ పర్యాటకులు సైతం ఓర్వకల్లు రాక్ గార్డెన్ సందర్శించేలా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా బాహుబలి, డాకు మహారాజ్ తదితర సినిమా షూటింగ్ లు జరిగాయని, రాబోయే రోజుల్లో రాక్ గార్డెన్ లో మరిన్ని షూటింగ్ లు జరుగుతాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చొరవతో, కేంద్ర సహకారంతో ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకానుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## రైలుగూడ్సు కింద పడి బిటెక్ విద్యార్థి అత్మహత్య..!

**: స్నేహం కోసం నిండు ప్రాణాలు తీసుకున్నాడా?**

**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి :**



స్నేహ మేర జీవితము సేహ్నామేరా శాస్వత స్నేహమే స్నేహమే అనే పాటకు ఇక్కడ రాబోవు కాలంలోరాబోయో ఇంజనీరు కావల్సిన ఓ విద్యార్థి స్నేహం కోసం తన ప్రాణాలను పనంగాన పెట్టిన ఉదతం నంద్యాల పట్టణంలో రైలు గూడ్సుకింద పడి బిటెక్ మూడవ సంవత్సరము చదువుతున్న జగదీశ్వరరెడ్డి(20)మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్తితే నందవికోట్కూరుకు చెందిన జగదీశ్వరరెడ్డి అనే విద్యార్థితిరుపతి మోహన్‌బాబు కాలేజిలో బిటెక్ మూడవ సంవత్సరము చదువుతున్నాడు. అయితే కాలేజి సెమిస్టరీ ఫీజ్‌కోసం తల్లిదండ్రులు పంపిన డబ్బులు స్నేహితుడికి ఇచ్చాడని తెలుస్తోంది. అయితే ఫీజు చెల్లించే సమయానికి స్పేహితులు ఇవ్వక పోవడముతో సెమిస్టరీ ఫీజ్ చెల్లించలేక మనస్థాపము చెంది నంద్యాలకు వచ్చి గూడ్సు కింద పడి అత్మహత్య చేసుకున్నాడని తెలుస్తోంది. అయితే కొందరు దీనిని కోట్టి పరేస్తున్నారుయ మరేదో కారణం ఉంటుందని గుజగుజలు వినివస్తున్నాయి.

# మధ్యాహ్నభోజనంలో తప్పకుండా రాగిలడ్డు ఇవ్వాల్సిందే - రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యురాలు

- **బాలికల ఉన్నతపాఠశాల హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు**
- **బాలికల ఉన్నతపాఠశాల, బిసిబాలికల వసతిగృహం, జ్యోతిబాపూలే పాఠశాల, అంబేద్కర్ గురుకులం, వెల్దురి సిహెచ్‌సి వైద్యశాల, రేషన్‌షాపులో ఆకస్మిక తనిఖీ...**



**వెల్దుర్తి, సెప్టెంబర్10, ప్రభాతవార్త :**

విదా ్యర్థులకు మధ్యాహ్న భోజనంలో తప్పకుండా రాగిలడ్డు ఇవ్వాల్సిందేనని రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యురాలు దేవిగంజిమల అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బాలికల ఉన్నతపాఠశాల, బిసిబాలికల వసతిగృహం, జ్యోతిబాపూలే పాఠశాల, అంబేద్కర్ గురుకులం, వెల్దురి సిహెచ్‌సి వైద్యశాలలో బుధవారం ఆమె జిల్లా అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వెల్దుర్తి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను ఆమె జిల్లా అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టి విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రతిరోజు అరటిపండు ఇస్తున్నారా అని విద్యార్థినీలను అడుగగా ఆదివారం ఇవ్వడం లేదని తెలిపింది. దీంతో ప్రిన్సిపాల్‌ను పిలిచి తప్పనిసరిగా మెనూ పాటించాలన్నారు. వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి హెచ్‌ఎంను పలు విషయాలు అడుగగా ఆమె ఇచ్చిన సమాధానాలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఫుడ్‌కమీషన్ సభ్యురాలు దేవిగంజిమల అన్నారు. వెల్దురి పట్టణంలోని బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి గదుల కొరత ఉందని తెలుసు కున్నారు. అనంతరం వెల్దురి సిహెచ్‌సిని సందర్శించి మౌలికవసతులపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. ఎమర్జెన్సీ అయితే ఎక్కడకు పంపిస్తారని ఆమె అడుగగా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్. బాలచంద్రారెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతామన్నారు. సిబ్బంది స్టాఫ్ నర్సుల కొరత ఉందని పాత్రికేయులు ఆమె దృష్టికి తీసుకుపోగా తాము ఏర్పాటుచేసుకుంటామని అక్కడి వైద్యులు తెలిపారు. పట్టణ సమీపంలో అంబేద్కర్ బాలయోగి గురుకులంకు ఆమె చేరుకోగానే ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన పూలబోకె ఇచ్చి స్వాగతం పలికారు. విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. స్టోర్ రూంను పరిశీలించారు. దీంతో గురుకుల ప్రిన్సిపాల్‌ను ఫుడ్‌కమీషన్ సభ్యురాలు దేవిగంజిమల అభినందించారు. అదేవిధంగా పట్టణంలోని చౌకధరల దుకాణంను తనిఖీ చేసి అక్కడే ఉన్న కాటాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ, డిఎం, ఈగల్ మెట్రాలజీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఐసిడిఎస్ అధికారులు, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, డిటి గురుస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**- అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి-ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత...**

అంగన్‌వాడీల వర్కర్ల, హెల్పర్ల, మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, జిల్లా, మండల నాయకులతో కలిసి రాష్ట్ర ఫుడ్‌కమీషన్ సభ్యురాలు దేవిగంజిమలను వెల్దుర్తి అంబేద్కర్ బాలయోగి గురుకులం పాఠశాలలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమెకు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వివరించారు. తప్పనిసరిగా మీ డిమాండ్లను సిఎం, మంత్రుల దృష్టికి తీసుకుపోతాన న్నారు. అనంతరం ఆమెను యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు షమీనాబాను, పిడి విజయ, ఈవో రాజేశ్వరి, సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్ పద్మ శాలువ, పూలమాలలతో సన్మానించారు.

# పెద్దకంబలూరులో.. ప్రబలుతున్న విషజ్వరాలు

**అందని వైద్యసేవలు.. వైద్యం కోసం పట్టణాలకు వెళ్తున్న రోగులు**











**రుద్రవరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉన్నవారు సంతోషంగా తమపనులను చేసుకుంటూ జీవనం సాగిస్తారు. అయితే రోజువారి కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి రోగాలు వస్తే వైద్యం చేయించుకలేక పనులు చేసుకోలేక అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు ఎస్‌సి కాలనీలో సుమారు 400 కుటుంబాలు జీవిస్తున్నాయి. సుమారు 1500కు పైగా జనాభా కలిగిన ఎస్‌సి కాలనీలో విషజ్వరాలు ప్రబలి కాలనీవాసులను బెంబేలెత్తిస్తున్నాయి. కాలనీలో నాలుగురోజుల నుంచి విషజ్వరాలు అధికం కావడంతో సరైన వైద్యం అందక ఇళ్లలోని మంచాలపై మగ్గుతున్నారు. ఎస్‌సి కాలనీకి చెందిన శాంతిదివ్య, సుభాష్, నాగమణి, బాబు, వరమయ్య, రాజమ్మ, రజిని, ఓబులేసులతో పాటు మరో 20మంది విషజ్వరాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వీరికి గ్రామంలో ఉన్న హెల్త్‌సెంటర్‌లో సరైన వైద్యం అందకపోవడంతో పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవడానికి స్థోమత లేని వారు ఇళ్లలోనే మంచాలపై మగ్గుతున్నారు. అలాగే కాలనీలోని చర్చి సమీపంలో ఉన్న గుంతలో చెత్తాచెదారం మురికినీరు చేరి పారి శుద్ధ్యం లోపించడంతో దోమలు వృద్ధి చెంది కాలనీవాసులు అనారోగ్యాల పాలవుతున్నారు. కాలనీలో విషజ్వ రాలు ప్రబలుతున్నప్పటికి అధికారులు ఎలాంటి పారిశుద్ధ్యపనులు చేపట్టలేదని హెల్త్‌సెంటర్ వైద్యులు సరైన సేవలు అందించడం లేదని కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి కాలనీవాసులకు వైద్యసేవలు అందిం చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**పారిశుద్ధ్యం లోపించడం వల్లే జర్వాలు:స్వామిదాసు, ఎస్‌సికాలనీ, పెద్దకంబలూరు:** గ్రామంలోని ఎస్‌సికాలనీలో పారిశుద్ధ్యం లోపించడం వల్లే విషజ్వరాలు ప్రబలుతున్నాయి. గ్రామంలో ఉన్న హెల్త్‌సెంటర్లో సరైన వైద్యం అందించకపోవడంతో మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వెళ్తున్నారు. కాలనీలో ఉన్న గుంతలో మురికినీరు చేరి దోమలు ఎక్కువగా ఉన్నాయి. వీటి కారణంగానే జ్వరాలు ఎక్కువ అవుతున్నాయి. ఈసమస్యపై ప్రజావేదికలో అధికారులకు ఫిర్యాదు చేశాను. ఇంతవరకు అధికారులు సమస్యను పరిష్కరించలేదు. ఉన్నతాధి కారులు స్పందించి గ్రామంలో వెంటనే వైద్యశిబిరం ఏర్పాటుచేయడంతో పాటు పారిశుద్ధ్యపనులు చేపట్టాలి.

**జ్వరంతో మంచాన పడ్డ:**

బాధితుడు బాబు:నాలుగు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాను. కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. పనికి పోతే తప్ప కుటుంబం గడువదు. జ్వరం తగ్గడానికి కూలీ చేసుకున్న డబ్బులతో గ్రామంలో వైద్యం అందకపోవడంతో పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకుం టున్నాను. అధికారులు స్పందించి గ్రామంలో వైద్యసేవలు అందించాలి.

## గూడూరులో పట్టపగలే ఇంట్లో చోరి

**- పోలీస్ నిఘా ఎక్కడా..?**

**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో బుధవారం పట్టపగలే పి.ఎస్ షఫీ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో దుండగలు ప్రవేశించి చోరి చేయడం సంచలనం రేపింది. బాదిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో షఫి భార్య పి.ఎస్ రేష్మా స్వంత పనిమీద బయటకు వెళ్లింది. దీనిని గమనించిన దుండగలు ఆ ఇంటికి వెళ్లి అక్కడ తలుపుకు వేసిన తాళంను పగులగొట్టి ఇంట్లో ప్రవేశించి బీరువా దగ్గరకు వెళ్లి బీరువాను పగులగొట్టి అందులో దాచిన అరతులం బంగారు ఉంగరంతో పాటు ఆరు లక్షల రూపాయల నగదును అపహరించుకుపోయరని బాదితులు ఆరోపించారు. ఆ తరువాత స్వంత పనిని ముగించుకొని తిరిగి ఇంటికి రేష్మా చేరుకోగానే అప్పటికే ఇళ్లు తెరుచుకోవడంతో ఖంగారు .. ఖంగారుగా ఇంటిలో వెళ్లి చూడగానే అక్కడ తెరుచుకున్న బీరువాను చూసి ఇంట్లో దొంగతనం జరిగిందని తెలుసుకొని ఈ విషయాన్ని వెంటనే తన భర్త పిఎస్ షఫీకి సమాచారం ఇవ్వగానే అక్కడికి చేరుకున్న భర్త ఈ సంఘటనను చూసి బోరున విలపించాడు. ఆ తరువాత పట్టపగలే తమ ఇంటిలో జరిగిన దొంగతనం గురించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాదితుల ఫిర్యాదు మేరకు వెంటనే స్థానిక పోలీసులు దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వారి కోసం విచారణ చేపట్టారు. ఏది ఎమైన గూడూరు పట్టణంలో పట్టపగలే దొంగతనం జరుగడంతో ఇక్కడి ప్రజలు ఉలిక్కి పడ్డారు. స్థానిక పోలీసుల వైపల్యాలే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పోలీసు పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టపగలే ఇళ్లలో జరిగే సంఘటనలపై ఇక్కడున్న పోలీసుల నిఘా ఎక్కడ .. అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# 27 నుంచి దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాలు ప్రారంభం

– బన్ని ఉత్సవాల్లో పాల్గొని ప్రశాంతంగా విజయవంతం చేయాలని గ్రామపెద్దల పిలుపు



**ఆలూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త;** ఈనెల 27వ తేదీ నుంచి దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాలు ప్రారంభమవుతాయని నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తులు గాదిగౌడ్, నరసనాయక్, మల్లికార్జున, గ్రామపెద్దలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం బన్ని ఉత్సవాలకు సంబంధించి ఆలయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాలకు సంబంధించిన ముఖ్య తేదీల వివరాలను తెలిపే పత్రాన్ని హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ చేతులమీదుగా గ్రామపెద్దలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27న అశ్వజ శుద్ధ పంచమిరోజు గణపతిపూజ, స్వామివారికి కంకణధారణము, నిశ్చితార్థం, ధ్వజా రోహణం, అక్టోబర్ 2వ తేదీన విజయదశమి బన్ని, మాంగళ్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర, పాదాలకట్ట, రక్షపడి, శమీపూజ, 3న ఉదయం దైవవాని కార్ణీకము, 4న ఉదయం స్వామివారికి పంచా మృతాభిషేకం, రుద్రాభిషేకం,రథ సంస్కారము, రథోత్సవం, 5న ఉదయం గొరవయ్యల ఆటలు, గొలుసు తెంపుట, సాయంత్రం వసం తోత్సవం, కంకణ విసర్జన, 6న శ్రీశ్రీశ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామివారిని నెరణికి గ్రామానికి చేర్చు కార్యక్రమం ఉంటుందన్నారు. మాళ మల్లేశ్వరస్వామివారి పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



## ఉల్లి రైతులను ఆదుకునేందుకు.. ప్రభుత్వం చర్యలు

**(మొదటి పేజీ తరువాయి ) :** చదువుకోవడం, పాఠశాలలో ఉపాధ్యాయుల సూచనలు పాటించడం ద్వారా మంచి విజయాన్ని సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. పాఠశాలలో గదులలో పెయింటింగ్‌కి సంబంధించి ఎస్టిమేట్‌లను సిద్ధం చేసి పంపించాలని కలెక్టర్ హెచ్‌ఎంను ఆదేశించారు. ఈయన వెంట పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, సీఐ వంశీనాథ్, తహసీల్దార్ రామాంజనేయులు, వ్యవసాయ అధికారిణి ఉషారాణి, వైద్యాధికారి విజయభాస్కర్, ఎంఈఓ విజయనిర్మలదేవి, ఆర్ఐ విజయ్‌భాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, వ్యవసాయ శాఖ ఏఈఓలు రంగన్న, అబ్దుల్‌సలాం, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఆత్మకూరు గృహ నిర్మాణశాఖ ఎగ్జిక్యూటివ్ అధికారిగా రామకృష్ణారెడ్డి

: లబ్దిదారునికి సొంతింటి కళ నేరవేర్చడమే లక్ష్యం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన లబ్దిదారులకు సొంతింటి కళ నేరవేర్చే విదంగా విడతల వారిగా లబ్దిదారులకు సొంతింటి కళ నేరవేర్చడమే గృహ నిర్మాణశాఖ అధికారుల లక్ష్యమని ఆత్మకూరు గృహ నిర్మాణశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటి కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ ఏఈలతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది, పాములపాడు, కొత్తపల్లి, ఆత్మకూరు ప్రాంతాలకు చెందిన మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మంజూరై వివిద నిర్మాణ దశలో ఉన్న గృహాలను డిసెంబర్‌లోపు పూర్తిచేసే విదంగా లబ్దిదారులకు అన్ని విదాలుగా అధికారు లు పెండింగ్ బిల్లులు, ఇంటి నిర్మాణ పనులు వేగవంతంపై దృష్టి సారించా లన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టానాత్మకంగా అర్హులైన లబ్దిదారులకు సొంతింటి కళను నేరవేర్చే విదంగా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ లబ్దిదారులకు అధికంగా ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ప్రధాన మంత్రి యోజన పథకం క్రింద చేపడుతున్న గృహలను త్వరలోనే వేగవంతం చేసే విదంగా లబ్దిదారు లకు అవగాహన కలి ్పంచాలని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు సొంతింటికళ నేరవేర్చాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తాందన్నారు. ఆత్మకూరు హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వరరెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎగ్యూక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, మహనంది, బండిఆత్మకూరు మండలాలకు చెందిన ఏఈలు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, డీఈఓలు పాల్గొన్నారు.

## కమీషన్ ఏజెంట్ షాపుకు ఉల్లిగడ్డలు 400 బస్తాలు మాత్రమే

**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటికి 10.09.2025 తేదీ 14639 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు వచ్చాయి, అందులో 7799 క్వింటాళ్ళు ఉల్లిగడ్డలు వ్యాపారస్థులు కొనుగోలు చేయగా, మిగిలిన 6,840 క్వింటాళ్ళ ఉల్లిగడ్డలు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేశారని. ప్రస్తుతము మార్కెట్ యార్డు, కర్నూలు నందు మిగిలిపోయిన ఉల్లిగడ్డలు ఏమియులేవని మార్కెట్ యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలు నందు గల ప్రతి కమీషన్ ఏజెంట్ షాపుకు 400 బస్తాల కన్నా ఎక్కువ ఉల్లిగడ్డలు తెప్పించకూడదని కమీషన్ ఏజెంట్స్ కు తెలిపారు.రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయునది ఏమనగా, తేది:10.09.2025 నుండి ప్రభుత్వం ప్రకటించిన రూ.1,200/ క్వింటాలు ధర తాడిపల్లి గూడెం ఉల్లిగడ్డల మార్కెట్ నందు అమ్ముకున్న, కర్నూలు ఉల్లిగడ్డలు పండించిన రైతులకు లభించునని తెలియజేయడమైనది. రైతు సోదరులకు తెలియజేయడమైనది ఏమనగా, మీరు మార్కెట్ యార్డుకు ఉల్లిగడ్డలు అమ్మకమునకు వచ్చేటపుడు మీ యొక్క సరుకును ఆరబెట్టుకొని గ్రేడింగ్ చేసి మురుగులు లేకుండా నాణ్యమైన సరుకును తీసుకొనిరావలెను మరియు తప్పని సరిగా ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాఫీలు వెంట తీసుకొనిరావలసినదిగా రైతు సోదరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## మన జీవితం తల్లితండ్రుల బిక్ష అని మరచిపోవద్దు

– హెల్పింగ్‌హ్యాండ్స్



**వెల్దుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మన జీవితం తల్లితండ్రులు పెట్టిన బిక్ష అని యువత మరచిపోవద్దని హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు. స్థానిక కెవిఆర్ కళాశాలలో అమ్మ నాన్నలకు ప్రేమతో విద్యార్థినీ, విద్యార్థులు తల్లితండ్రులకు వ్రాసిన ఉత్తరాల కార్య క్రమం సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వాటిలో ఉత్తమ ఉత్తరాలు వ్రాసిన విద్యార్థినీ, విద్యార్థులకు సొసైటీ అధ్యక్షులు వియం.హరిసింహానాయుడు,కళాశాల కరస్పాండెంట్ రాజేష్‌బాబు చేతుల మీదుగా జ్ఞాపికలు,బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ తల్లితండ్రులు వారి పిల్లల మీద చాలా ఆశలు పెట్టుకుంటారని అవి తీర్చాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉంద న్నారు. వారు కష్టపడి మిమ్మల్ని కష్టాలను చెప్పకుండా మీరు ఏమి అడిగితే అవి ఇస్తూ మిమ్మల్ని సంతోష పెట్టేందుకు వారు చాలా బాధలు అనుభవిస్తుంటారు. మీరు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి మీ తల్లితండ్రు లను సంతోష పెట్టాలన్నారు. కెవిఆర్ కళాశాల కరెస్పాండెంట్ రాజేష్‌బాబు, ప్రిన్సిపాల్ మధు, హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, సభ్యులు రామానాయుడు, శ్రీకాంత్, ప్రకాష్‌సింగ్, చంద్ర,లెక్చరర్ సినీనటుడు దివాన్‌వళి, అధ్యాపకులు శ్రీనివాసులు, నాగమద్దయ్య, రఘు, జయరాం, బాబ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 131 మంది ఉద్యోగ అర్హతకు ఎంపిక



**నందికొట్కూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 246 మంది అభ్య ర్థులు హాజరు కాగా 131 మంది వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అర్హత సాధించారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కె.రంగముని, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పాల్గొని అభ్యర్థులకు పలుసలహాలు సూచనలు చేశారు. జాబ్ మేళాలో 10 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి మరియు సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లెడబుడకల గ్రామ సర్పంచ్ మృతి

**దేవనకొండ, సెప్టెంబరు10, ప్రభాతవార్త;**



మండలంలోని జిల్లెడబుడకల గ్రామ సర్పంచ్ బోయ హనుమంతు బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేష్, వైసీపీ నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు గ్రామానికి చేరుకున్నారు. బోయ హనుమంతు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. బోయ హనుమంతు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని, ఆయన మృతి బాధాకరమని వాపోయారు.

## వీరనారి చాకలి ఐలమ్మ, రామకృష్ణల ఆశయాలను కొనసాగిద్దాం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** వీరనారి చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆంధ్ర ప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి శ్రీరాములు అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ, రామకృష్ణల వర్ధంతి సందర్భంగా గొల్లపేటలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. రజక వృత్తిదారుల కుటుంబంలో జన్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతాంగ సాయుద పోరాటంలో వీరనారిగా ఐలమ్మ నిలిచిందని తెలిపారు. పేద ప్రజల భూములను లాకోవడానికి ప్రయత్నించిన ఆనాటి నిజం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిం చిన వీర మహిళ ఐలమ్మ అని కొనియడారు. 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్ నందు జరిగిన విద్యుత్ ఉద్యమంలో పోరాటం చేస్తూ బుల్లెట్ గాయాలకు నేలకొరిగిన ఉమ్మడి రాష్ట్ర కన్వీనర్ సత్తెనపల్లి రామకృష్ణ మన వర్గానికి ఆదర్శమైన నాయకుడని తెలిపారు.రజక వృత్తిదారుల సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు పెద్ద వెంకట సుబ్బయ్య, నాయకులు సుంకన్న, చిన్న నారాయణ, పెద్ద సుబ్బరాయుడు, రామకృష్ణ, బుజ్జి, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్, నాయకులు సురేంద్ర పాల్గొన్నారు.

## నవజాత శిశువుల పిల్లల భద్రతపై అవగాహన



**నందికొట్కూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువుల పిల్లల భద్రతపై కుటుంబ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం వరల్డ్ పేషంట్ సేఫ్టీ ఆక్టివిటీస్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో హాస్పటల్ ఇన్‌చార్జ్ డాక్టర్.కే.రాజశేఖర్ మాట్లాడుతు పిల్లలకు శిశువు గుర్తింపు ట్యాగ్‌లు, రోగనిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయించాలని, తల్లులు పిల్లలను తాకేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, శిశువుకు తల్లిపాల ద్వారా మాత్రమే శక్తివంతమైన రోగనిరోధక శక్తి లభిస్తుంధన్నారు.పిల్లలు పాలు తాగక పోయిన వాంతులు జ్వరం భారిన పడినా వైద్యు లను సంప్రధించాలని డాక్టర్ తెలిపారు. డాక్టర్.షేక్ జక్కి అఖ్తాని, డాక్టర్.శ్వేత పాల్గొన్నారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ వర్ధంతి



**పత్తికొండ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** స్థానిక చదువుల రామయ్య భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పిం చారు. బుధవారం రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సి.పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పాల్గొని మాట్లాడుతు ఐయలమ్మ రజాకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని, భూమి కోసం భుక్తి కోసం, శ్రామికుల విముక్తిత కోసం పోరాడిన చరత్ర ఉందన్నారు. చేతివృత్తి దారుల సమాఖ్య మండల కార్యదర్శి ఎం.కారన్న, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జె.కాశిం,నెట్టెకంటి ఉపేంద్ర,వీరేష్, హనుమేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం..

: రాష్ట్ర అధ్యక్షులు గురు శేఖర్



**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ,సత్తనపల్లి రామకృష్ణ ఆశయాలను సాధిద్దామని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్,ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధప్ప, రజక మహిళా నాయకురాలు ఎల్ఎస్ రత్నమ్మ, సిహెచ్ రామన్న అన్నారు. బుధవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో చాకలి ఐలమ్మ,రామకృష్ణ వర్ధంతి సభ ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సి హనుమంతు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ, రామకృష్ణ ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ చరిత్ర గుర్తుపెట్టుకోవాలి. తన పోరాట పటిమతో రజకులకు ఘన కీర్తిని సంపాదించి పెట్టిన మన రజక వీర వనిత చాకలి ఐలమ్మ చరిత్ర ఆంధ్ర తెలంగాణలకే కాక యావత్ భారతదేశంలో ఉన్న రజకులకు గర్వకారణం అని అన్నారు. భర్తతో పాటు కలిసి ఆనాటి భూస్వాముల సహకారంతో ప్రజలపై దాడులు చేస్తున్న నిజాం నవాబుకు సంబంధించిన రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె పోరాటంలో పాల్గొన్నారు. అప్పటికే రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టుల సహకారంతో నిజాం నవాబు గద్దె దిగాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా చాకలి ఐలమ్మ గారికి ఒక మంచి గుర్తింపు తెచ్చింది.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పోతే భవిష్యత్తులో రజకుల తో ప్రభుత్వం పైన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. డాక్టర్ భరత్, విరుపాక్షి, ఎంఈఓ రాగప్ప,శ్రీనివాసులు,జయమ్మ, శేషాద్రి,పర్ల సుంకన్న, సురేష్, అశోక్, ఈరన్న, నాగరాజు, గోపాల్, రామకృష్ణ, మహేష్, చిదానంద, రేణుక, పుష్ప, ఊరుకుంద, నరసింహులు, వెంకటేష్, ఎమ్మిగనూరు పట్టణ రజక సంఘం నాయకులు అయ్యప్ప, బజారి, వీరన్న, రజకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో రాజ్యశ్యామలదేవి హోమం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వర స్వామి ఆలయంలో రాజ్యశ్యామల దేవి హోమంను ఆలయ నిర్వాహకులు పూడూరు లక్ష్మీరెడ్డి దంపతులు బుధవారం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఆశాలను ఏర్పాటుచేశారు. శ్రీశైలం దేవస్థానం వీరశైవ విద్యార్థుల మంత్రోచ్చరణల మధ్య హోమం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. జ్యోతిష్య పండితులు బత్తయ్య స్వామి సమక్షంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహాలయ పక్షాల సందర్భంగా రాజ్యశ్యామలదేవి హోమం చేపట్టామన్నారు.భక్తులకు అందరికి నిర్వాహకులు అన్నదానం ఏర్పాటుచేశారు.

## మెగా డిఎస్సీ2025లో విజేతలుగా నిలిచిన జార్జ్‌గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** నగరంలోని జార్జ్‌గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఎస్ఆర్‌సి కళాశాల అఫ్ ఎడ్యుకేషన్, ఎస్ఆర్‌సి డిఎడ్ కళాశాల, థెరిసా డి ఎడ్ కళాశాలల్లో చదివిన విదా ్యర్థుల్లో 14 మంది టిజిటి, సూ ్కల్ అసిస్టెంట్‌లుగా, ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం తమకేంతో గర్వకారణంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జార్జ్‌గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్స్ ఇన్సిట్యూషన్స్‌లో ఒకేసారి 14 మంది ఉద్యోగాలు సాధించడం విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమయ్యాయని వారు పేర్కొ న్నారు. డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను జార్జ్‌గ్రూప్ సంస్థల డైరెక్టర్లు అభినందించారు.

## డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌ను కలిసిన అధికారి



**నందికొట్కూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా మానవ వనరుల కేంద్రం నంద డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సి.మద్దులేటి జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా అదనపు భాధ్యతలు తీసుకున్న సంధర్భంగా జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి అయూబ్, మరియు శ్రీలక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మేనేజింగ్ పార్టనర్ నందికొట్కూరు గుజ్జుల గౌరీశ్వరనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల నారాయణ పాల్గొన్నారు.

## బుడగ జంగాలకు ఎస్సీ కులధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వాలి




**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** బుడగ జంగాలకు కులధృవీకరణ సర్టిఫికెట్లు లేవని, దీనిపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు నివేదికను పంపారని ఇంత వరకు ఎలాంటిది జరగలేదని కావున వెంటనే బుడగజంగాలకు ఎస్సీ కులధృవీ కరణ సర్టిఫికెట్లు ఇచ్చేల చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా బుడగజంగం అధ్యక్షులు శిరీషాల జంబున్న, మోతే శంకర్, ముగ్గు శంకర్ న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. శ్రీను, సిరిగిరి ఈరన్న, తాటికొండ పుల్లయ్య, రమణ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ఆయా పోష్టులకు దరఖాస్తుల స్వీకరణ

**ఆస్పరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఆస్పరి ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోష్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ మద్దమ్మ తెలిపారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు ఆస్పరి మండలంలో అంగన్వాడీ కార్యకర్త తురవగల్లు ఎస్సీ గ్రూప్ 1 కేటాయించడం జరిగిందన్నారు. అలాగే దేవనకొండ మండలంలో అంగన్వాడీ కార్యకర్త బంటుపల్లి ఓసి కేటాయించారని, ఆస్పరి మండలంలో ఆయా పోస్టులు హాలిగేర,2ఎస్టీ, ఆస్పరి 2 ఓసి, తంగరడోన 4బిసి.బి, అలాగే దేవనకొండ 3లో ఈథభ్యూఎస్ ఆయా పోష్టులకు రిజర్వేషన్లకు కేటాయిండమైందని సిడిపిఓ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త పోష్టుకు అభ్యర్థి తప్పని సరిగా10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆయా పోష్టులకు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. 1.7.2025 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వారై ఉండాలన్నారు. పోష్టులకు దరఖాస్తు తీసుకున్నవారు తప్పని సరిగా వివాహితులై, స్థానిక నివాసిఐ ఉండాలని సిడిపిఓ తెలిపారు. నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడుతుందన్నారు. ఎంపికైన అనంతరం సర్టిఫికెట్లను అందజేయాలన్నారు.

## నానో యూరియాతో రైతులకు మేలు

**తుగ్గలి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**



రైతులు సాధారణ యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడితే ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు సాధించ వచ్చునని జిల్లా వనరుల శాఖ అధికారి రంగారెడ్డి, ఓవో సురేష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని వ్యవసాయ విస్తీర్ణ కార్యాలయంలో ఓవో ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రాష్ట్ర వికాస్ యోజన పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నానో యూరియా అన్ని పంటలపై సమర్థవంతగా పని చేస్తుందని, రైతులు ఘన రూపంలో ఉన్న యూరియాను వాడకం తగ్గించి ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాను ఉపయోగించుకోవాలన్నారు. నానో ఎరువుల వాడకం వల్ల రైతులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట దిగుబడికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో మరి పంటతో పాటు పత్తి, మొక్కజొన్న తదితర పంటలపై నానో యూరియాను సమపాళ్ళతో పిచికారి చేయాలని సూచించారు. నానో యూరియా ద్వారా పంటకు పోషకాలతో పాటు భూసారం పెరుగుతుందన్నారు. మండలంలో యూరియా కొరత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లక్ష్మినారాయణ, విఏఏ రెడ్డి, ఎంసీఈఓ, రైతులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో నెట్‌వర్క్ టవర్‌ను తొలగించాలి

– పీడీఎస్ఓ, డీఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాల బంద్

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త;**




ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కలేజీలో నెట్ వర్క్ టవర్‌ను తొలగించాలని బుధవారం పీడీఎస్ఓ, డీఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధణాపురం ఉదయ్, ఆర్‌పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు భవిష్యత్‌ను అందించిన కళాశాలలో ఒకవైపు కాంప్లెక్స్ కడుతూ మరోవైపు సెల్ టవర్ కడుతూ ఒకవైపు ఉన్న గ్రూపులను తీసేసి ఆర్ట్స్ కాలేజీని ప్రవేట్ పరం చేయడానికి మేనేజ్‌మెంట్ పూనుకున్నట్లు తెలుస్తోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజీ మైదానంలో టవర్ ఉండడం వల్ల విద్యా వాతావరణం ప్రభావితమవుతోందన్నారు. ఆర్ట్స్ కళాశాల మేనేజ్‌మెంట్ ఈ విషయంపై చొరవ చూపి వెంటనే స్పందించాలన్నారు. సెల్ టవర్‌ను తొలగించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ ఆదోని డివిజన్ సెక్రటరీ శివ, పట్టణ కార్యదర్శి రాజేష్, పీడీఎస్ఓ ఆర్ట్స్ కళాశాల కమిటీ, విద్యార్థి సంఘాల నాయకులు షకీల్, వినీల్‌రాజ్, కుమార్, నవీన్, వినోద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ ఆధీనంలోనే వాటిని నిర్మించి నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు వి.యేసురత్నం, ఏ.నాగరాజు,ఎం.నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఇప్పటికే వవైద్యం పేదలకు అందుబాటులో లేకుండా పోయిందని, ఆరోగ్యశ్రీని కూడా ప్రైవేట్ పరం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఉన్న 10 వైద్య కళాశాలలకు అదనంగా మరో 17 వైద్య కళాశాలలను కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. వీటిలో 10 కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని ఇటీవల మంత్రి వర్గం తీర్మానించడం జరిగిందన్నారు. దీని వలన వైద్య కళాశాలలో సీట్లు మద్య తరగతి విద్యార్థులకు అఅందుబాటులో ఉండవన్నారు, కావున ప్రభుత్వం వెంటనే వైద్య కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కోడుమూరులో ఘనంగా సురవరం సంస్మరణ వేడుకలు



**కోడుమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** దివంగత సీనియర్ కమ్యూనిస్టు నేత సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ వేడుకలను బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర రైతు కార్మిక సంఘం అధ్యక్షులు జగన్నాథమ్, స్థానిక టీడీపీ నాయకులు కె.హేమాద్రిరెడ్డి, కె.మధు సూదన్‌రెడ్డి, కోడుమూరు వైసీపీ అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, జిల్లా వైసీపీ లీగల్ విభాగపు అధ్యక్షులు లాయర్ ప్రభాకర్, స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, విప్లవ కమ్యూనిష్టు యోధులు సురవరం సుధాకరరెడ్డి అభిమాని రామ్మోహన్ గౌడ్, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ఇంతియాజ్, మండల సిపిఐ,సిపిఎం కార్యదర్శులు బి.రాజు,బి.క్రిష్ణ,గఫూర్‌మియ్యా,శేషుకుమార్,మాధ వస్వామిలు హాజరయ్యారు. ముందుగా అమరుడైన విప్లవ దిగ్గజనేత సురవరం సుధాకరరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభకు సిపిఐ నాయకులు శేషుకుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో సీనియర్ సిపిఐ నేత రామచంద్రయ్య మాట్లాడారు. జాతీయ సిపిఐ మహానేత దివంగత సురవరం సుధాకరరెడ్డి కమ్యూనిష్టు పార్టీకి చేసిన సేవలు మరువలేని వన్నారు. అలాగే సభకు హాజరైన వక్తలు కూడా దివంగత ఉద్యమనేత సురవరం సుధాకరరెడ్డి చేసిన ప్రజా పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

**కోడుమూరులో సురవరం భవన్ ఏర్పాటుకు కృషి చేద్దాం :** నిరంతర కమ్యూనిష్టు పోరాట యోధులైన మహానేత దివంగత విప్లవ జ్యోతి సురవరం సుధాకరరెడ్డి భవన్ ఏర్పాటుకు కృషి చేద్దామని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. నిరంతర ప్రజా పోరు సాగించిన విప్లవ నేతకు చిహ్నంగా ఇక్కడ భవన్ ఏర్పాటు చేసుకుంటే సామాన్య ప్రజలు ఉపయోగించుకునే కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆ కార్యక్రమానికి తన వంతు సహాయం అందిస్తున్నాని హామీచ్చారు. స్థానిక సిపిఐ నాయకులు ఎం.రాముడు, ఏడుకొండలు, సుంకన్న, బజారి, మణి, విశ్వనాథ్, సులోచనమ్మ పాల్గొన్నారు.

## నిర్మాణం మధ్యలో అగిపోయిన హెల్త్ సెంటర్

**- అద్దెభవనంలో ఆరోగ్యకేంద్ర ఉపకేంద్ర నిర్వహణ కష్టతరం**
**- ఉన్నతాధికారులు స్పందించి హెల్త్‌సెంటర్ నిర్మాణం పూర్తిచేయాలి**



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో జూటూరుగ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మించేందుకు రూ.18 లక్షలు మంజూరు అయ్యాయి. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి స్లాబ్‌వరకు నిర్మించి మధ్యనే వదిలేశారు. దీంతో గ్రామంలో ఆరోగ్యకేంద్రం నిరుపయోగంగా దర్శన మిస్తుంది. గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం అద్దెభవనంలో కొనసాగిస్తున్నారు. అద్దెభవనంలో సరైన వసతులు లేక వచ్చిన పెషెంట్లకు సెలెన్‌బాటిల్స్ ఎక్కించేందుకు కూడ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులున్నాయి. జూటూరుగ్రామం చుట్టు నీటి పారకం ఉండడం వల్ల తరచు సీజన్ వ్యాధులు వస్తుంటాయి. ఆరోగ్య ఉపకేంద్రంలో నిత్యం రోగులకు ఆరోగ్యసిబ్బంది సేవలు అందించాల్సి ఉంటుంది. సరైన వసతులు లేకపోవడంతో ఇటు గ్రామస్థులు, అటు హెల్త్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులున్నాయి. ఈ ప్రభుత్వంలోనైనా ఉన్నతాధికారులు స్పందించి ఆరోగ్యకేంద్ర నిర్మాణాన్ని పూర్తిచేసి గ్రామస్థులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## టీటీడీ వేదపారాయణ పోస్టుల భర్తీలో తెలుగువారికి ప్రాధాన్యత ఇవ్వాలి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** టీటీడీలో 700 పోస్టుల భర్తీలో తెలుగు ప్రాంత బ్రహ్మణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ దిశగా అదేశాలు జారీచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పత్రికాముఖంగా బ్రహ్మణ చైతన్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కెపివి సుబ్బారావు కోరారు. బుధవారం ఆళ్లగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో వేదపారాయణ పోస్టుల భర్తీకి టీటీడీ చర్యలు చేపట్టడంతో బ్రహ్మణుల్లో ఉండేవన్నారు. అయితే డిప్యూటీ ఈవో కార్యాలయ ఓఎస్‌డి గోవిందరాజన్ గోల్‌మాల్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు వివిధ మాధ్యమాల్లో వార్తలు రావడంతో బ్రహ్మణులు అందోళన చెందుతున్నారు. చైర్మన్ ప్రకటనలకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గోవిందరాజన్, పనియగ్నేశ్వర్ యాజులును తొలగించి నిజాయితీ అధికారులను నియమించి ప్రక్రియ జరపాలన్నారు. తెలుగు బ్రహ్మణులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

## ఎబిఎస్‌బి 9వ జాతీయమహాసభలను జయప్రదం చేయండి

**: ఎఐఎస్‌బి ఆహ్వానసంఘం అధ్యక్షులు పివి.సుందరరాజు,రామినేనిరాజునాయుడు**

**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐఎస్‌బి ఆహ్వానసంఘం అధ్యక్షులు పి.వి.సుందరరాజు, రామినేని రాజునాయుడు పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల ప్రభుత్వకళాశాల బాలుర వసతిగృహంలో ఎఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు తెలుగుమహేష్ అధ్యతన జరిగిన కార్యక్రమంలో పివి.సుందరరామరాజు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్రకార్యదర్శి రామినేని రాజునాయుడు, అఖిలభారత యువజన లీగ్ ఎఐవైఎల్ రాష్ట్ర కన్వీనర్ టి.రవీంద్రనాథ్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు వనంవెంకటాద్రి, ఎఐవైఎల్ పాణ్యం డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్ (చిరు), పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరరామరాజు మాట్లాడుతూ అఖిలభారత విద్యార్థి బ్లాక్ ఎఐఎస్‌బి 9వ మహాసభలకు 19రాష్ట్రాలనుంచి 350మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఎపిలో కడపలో ఈ ఏడాది సెప్టెంబరు 12న బహిరంగ సభ ఉంటుందన్నారు. సెప్టెంబరు 13, 14తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో జాతీయ స్థాయి విద్యావిధానంపై చర్చ ఉంటుందన్నారు. విద్య,వైద్యం ప్రైవేటీకరణపై పలు తీర్మానాల రూపంలో కార్యాచరణ రూపొందిస్తారన్నారు. జాతీయస్థాయిలో నూతన కమిటీ ఎన్నిక ఈ మహాసభల్లో జరుగనుందన్నారు. నేతాజీసుభాష్‌చంద్రబోస్ స్థాపించిన అఖిలభాతర విద్యార్థి బ్లాక్ జాతీయమహా సభలు కడపంలో జరుపుకోవడం, ఈ దేశ విద్యావిధానంపై కార్యాచరణ రూపొందించడం కోసం జరిగే మహాసభల జయప్రదానికి అందరు సహకరించాలని సుందరరామరాజు కోరుతున్నారు.

## నానో యూరియా వల్ల రైతులకు మంచి దిగుబడి



**హోళగుంద, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** నానో యూరియా పంట పొలాల్లో వాడడం వల్ల మంచి దిగుబడులు పెంచడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఉపయోగించబడుతుందని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని సమ్మతగేరి గ్రామంలో నానో యూరియా వాడిన రైతుల పొలాల్లో ఏవో ఆనంద్ లోకదళ్ రైతు సంఘం గౌరవాధ్యక్షులు రామిరెడ్డి కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యూరియా వాడకంతో పాటు సేంద్రీయ వ్యవసాయం నానో యూరియా సాంప్రదాయ యూరియా కంటే చాలా తక్కువ మోతాదులో ఉపయోగించవచ్చునీ నానో యూరియా వాడడం వల్ల నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందనీ, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించి వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది అన్నారు. అనంతరం గజ్జెహళ్లి గ్రామంలో 280 బ్యాగులు సర్పంచ్ ఆరు పట్ల నాగమ్మ గిరిమల్ల మరియు గ్రామ నాయకులు, అధ్వర్యంలో యూరియాను రైతు సేవ కేంద్రం నందు సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతన్నలు యూరియా కోసం అందోళన చెందవలసిన అవసరం లేదన్నారు యూరియా రానీ గ్రామాలకు కూడా పై అధికారులతో మట్లాడి త్వరలోనే యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఓ విరూపాక్షి, వి ఏ ఏ లు,రైతులు తాయన్న శేషప్ప గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఎంపీడీఓ వాసుదేవగుప్తా**



**గడివేముల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త;** ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ వాసుదేవగుప్తా సూచించారు. బుధవారం మండలకేంద్రమైన గడివేములలో లార్వా సర్వే, ఫీవర్ సర్వేను చేపట్టారు. అలాగే మురుగు కాలువల్లో పంచాయతీ కార్మికుల ద్వారా స్ప్రే చేయించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే వెంటనే పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలన్నారు. వారు పారిశుద్ధ్య పనులు చేపడతారన్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈయన వెంట డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

## డి.కొట్టాలలో డ్రోన్ ద్వారా పిచికారి



**రుద్రవరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని డి.కొట్టాల గ్రామంలో మండల వ్యవసాయఅధికారిణి జి.సుమతి ఆధ్వర్యంలో నానోయూరియాని 500 మిల్లిలీటర్లను పి.నర్సిరెడ్డి అనే రైతు పొలంలో డ్రోన్ ద్వారా బుధవారం పిచికారి చేశారు. నానోయూరియా, వాటి ఉపయోగాలను వ్యవసాయ అధికారిణి వివరించారు. యూరియా బస్తాకు నానోయూరియాకి గల వ్యత్యాసాన్ని కరపత్రాల రూపంలో రైతులకు అందజేసి అవగాహన కల్పించారు. రైతులు ముఖ్యంగా 45కిలోల యూరియాను తగ్గించి వాడటం వలన మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. నానోయూరియా వాడకం వల్ల 80శాతం నత్రజని పంటకు అందుతుందన్నారు. దీని ప్రభావం ఎనిమిది నుంచి పదిరోజులు ఉంటుందన్నారు. రవాణా ఖర్చు ఉండదన్నారు. పర్యావరణానికి, భూమికి ఎటువంటి హాని కలిగించదన్నారు. సంవత్సరం వరకు నిల్వ ఉంచుకోవచ్చునన్నారు. మోతాదు ఒక ఎకరాకు 500 మిల్లిలీటర్లు సరిపోతుందని ఆమె తెలిపారు. విస్తరణాధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్లు రవితేజ దినేష్‌కుమార్, శ్రీకాంత్,శివకృష్ణ,నాగిరెడ్డి,రామక్రిష్ణారెడ్డి,నారాయణరెడ్డి,గ్రామరైతులు, పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాపోటీలో సత్తాచాటిన రావూస్ విద్యార్థులు..

**: చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో కూడ దృష్టి సారించాలి**



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు వివేకానంద ప్రీమర్లీగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడాపోటీలో విజయ దుందుభి మోగించారని కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి స్పష్టం చేశారు. కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ రావూస్ అంటేనే నాణ్యమైన విద్యతోపాటు క్రీడలకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని విద్యార్థులకు గుర్తు చేయడమే గాక, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో దృష్టి సారించాలని కళాశాల విద్యార్థులను కోరారు. పట్టణంలోని వినాయక పండుగ వేడుకల్లో భాగంగా వివేకనంద ప్రీమర్లీగ్ సంస్థ వారు క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో గ్రామీణ మరియు పట్టణంలోని వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా పోటీపడ్డారు, ఈ క్రికెట్ క్రీడా పోటీల్లో సుమారు 12 జట్లు పాల్గొన్నాయి. చివరి ఫైనల్ పోటీలో రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గెలుపొంది విజేతలుగా సత్తాచాటారు. క్రికెట్ టీంలో కెప్టెన్ ఇమ్రాన్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ లభించింది. అలాగే బెస్ట్ బౌలర్గా నరసింహం, బెస్ట్ ఫీల్డర్ గా లోకేష్లు ఎంపికయ్యారు. విజేతలుగా రాణించిన విద్యార్థులను కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, వ్యాయామధ్యాపకులు ధనుంజయ, గోవిందులతో పాటు కళాశాల అధ్యాపకబృందం ప్రత్యేకంగా విద్యార్థులను అభినందిచారు.

## ఉత్తమ ఉపాధ్యాయ సేవా అవార్డు గ్రహీతకు సన్మానం



**చిప్పగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** చిప్పగిరి జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న రంగనాయకులు ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ సేవ అవార్డు అందుకోవడం తో బుధవారం చిప్పగిరి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వార్డు గ్రహీతకు ఉపాధ్యాయ బృందం సన్మానం నిర్వహించారు.ఉత్తమ సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు రంగనాయకులకు చిప్పగిరి ఎంఈఓ లు సావిత్రి, ఫరూక్, హెచ్ఎం లతీఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఎంఈఓ సావిత్రి మాట్లాడుతూ చిప్పగిరి మండలంలో జిల్లా ఉత్తమ సేవా వార్డుకు రంగనాయకులు ఉపాధ్యాయుడు ఎంపికై అవార్డు పొందడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముందుకు ఉపాధ్యాయులు కూడా ఇలాంటి సన్మానాలు ఎన్నో పొందాలని ఆకాంక్షించారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



**ఉయ్యలవాడ, సెప్టెంబర్ 10 , ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి కొ ండుపల్లి గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా మిజిక్ డ్రైన్ వర్కుని ఏపీడి సాంబశివరావు ప్రారంభించారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షణ చూసుకోవడం ద్వారా అది పెరిగి మహావృక్షం అయి కాలుష్యాన్నినియంత్రించి సకాలంలో వర్షాలు పడేందుకు ఉపయోగపడతాయన్నారు. అందుచేతనే ఈ రోజు కొండుపల్లి గ్రామంలో రోడ్డుకిరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించామన్నారు. అలాగే ఉయ్యలవాడ గ్రామంలో కొన్ని పొలాల వద్ద టెంకాయ మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు, ఏపీవో హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## జీవితాన్ని సార్ధకం చేసుకోవాలి

**- క్లినికల్ సైకాలజిస్ట్ అన్విత్‌మిత్ర, లయన్స్ క్లబ్ సభ్యులు**
**- ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన**



**ఆదోనిటౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ;** ఉన్నది ఒక్కటే జీవితమని, జీవితాన్ని ప్రతిఒక్కరూ సార్ధకం చేసుకోవాలని క్లినికల్ సైకాలజిస్ట్ అన్విత్‌మిత్ర, లయన్స్ క్లబ్ సభ్యులు సూచించారు. లయన్స్ క్లబ్ ఆదోని వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నోబుల్ ఒకేషనల్ కాలేజీలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్లినికల్ సైకాలజిస్ట్ అన్విత్‌మిత్ర మాట్లాడుతూ ఆత్మహత్యలకు గల కారణాలు, వాటిని ఎలా గుర్తించాలి, నివారించే మార్గాలు తదితర అంశాల గురించి తెలియజేశారు. ప్రపంచంలో ప్రతియేటా 7 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నివేదిక చెబుతోందన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, దీర్ఘకాలిక వ్యాధులు, ప్రేమ వ్యవహారాలు, పరీక్షల ఫెయిల్యూర్, విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, చదువుల ఒత్తిడి తదితర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఉన్నది ఒక్కటే జీవితం ఆత్మహత్యలకు పాల్పడొద్దని లయన్స్ క్లబ్ సభ్యులు నినదించారు. జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా, కోశాధికారి వనపరాజు, విశిష్ట సభ్యులు డాక్టర్ ఉషా, లలిత, జితేంద్ర, నోబుల్ ఒకేషనల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ ఎంపిక ఇంటర్వ్యూలు పూర్తి



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లాకు సంబంధించి బుధవారం జిల్లా రవాణా అధికారి కార్యాలయం చాంబర్‌లో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్‌పోస్టుల ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ అధికారి కె.తులసిదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను జిల్లా రవాణా అధికారి, నంద్యాల ఆర్‌టిసి డిపోమేనేజర్, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఆఫీస్‌సూపరిండెంట్ (నంద్యాల డిపో), ఎస్‌సి కార్పొరేషన్ కర్నూలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కూడిన కమిటీ పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 14మంది దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిని10మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో ఒక మహిళా అభ్యర్థి ఉన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సీనియారిటీ, వయసు ప్రమాణాల ఆధారంగా ఎంపిక జరిగిందని తులసిదేవి తెలిపారు.జిల్లా రవాణా అధికారి శివశంకరరెడ్డి, ఆర్టీసి డిఎం వినయకుమార్, డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్ ఎ.సుధాకర్, ఎస్‌సి కార్పొరేషన్ ఇఓ ఎం.విజయలక్ష్మి, దరఖాస్తుదారులు, పాల్గొన్నారు.

## నానో యూరియా పై అవగాహన

**ఆదోని రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



నానో యూరియా పై రైతులకు ఏడిఏ బాలవర్ధి రాజు అవగాహన కల్పించారు బుధవారం బసాపురం గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదోని బి. బాలవర్ధి రాజు. మండల వ్యవసాయ అధికారి జి. సుధాకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఈరోజు బసాపురం గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు కలిపి మొత్తం 75.6 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా రైతు సోదరులకు నానో యూరియా వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలు, దాని సమర్థత, మరియు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు.అలాగే వరి సాగు చేసిన ప్రతి రైతు సోదరునికి తగినంత యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం లో భాగంగా అధికారులు వరి పంట పొలాలను సందర్శించి, పంటల పెరుగుదల పరిస్థితులు మరియు ఎరువుల వినియోగంపై ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. సతీష్, ఎంపీఈఓ టి. చిన్న అయ్యన్న, గ్రామ వ్యవసాయ సహాయకుడు టీ. వీరేష్ మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఫారెస్టు అధికారులకు జింక పిల్ల అప్పగింత



**దేవనకొండ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ;** దేవనకొండ గ్రామానికి చెందిన కుక్కల కాసీం బుధవారం పత్తికొండకు వెళ్లి వస్తుండగా కనకదిన్నె సమీపంలో రోడ్డులో జింక పిల్ల లభ్యమయ్యింది. దేవనకొండ పోలీస్‌స్టేషన్‌కు జింక పిల్లను తీసుకొచ్చి సంబంధిత ఫారెస్టు బీట్ ఆఫీసర్ రవికుమార్‌కు అప్పగించారు.ఫారెస్టు బీట్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిపై వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎక్కడైనా జింక పిల్లలు ప్రమాదాల బారిన పడితే వాటిని కాపాడి, తమకు అప్పగించాలన్నారు. వన్యప్రాణులకు ప్రజలు ఎవరూ హాని కలిగించొద్దని సూచించారు.

## గ్రామసచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**రుద్రవరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని చిన్నకంబలూరు, శ్రీరంగాపురం గ్రామసచివాలయాలను బుధవారం ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీకేంద్రాలను తనిఖీ చేశారు. సర్వేలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. పారిశుద్ధ్యంను, డోర్ టు డోర్ గార్బేజ్, ఎస్‌డబ్ల్యుపిసిని తనిఖీ చేసి సూచలనందించారు. రంగాపురం గ్రామసర్పంచ్ నారాయణరెడ్డి, శ్రీరంగాపురం కార్యదర్శి పాములేటి, పాల్గొన్నారు.

## మిత్రునికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**బేతంచెర్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** బాల్యంలో తమతో పాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్యం పాలుకావడంతో పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామానికి చెందిన యర్రమల మధు అనే యువకునికి అనారోగ్యం కావడంతో తోటి మిత్రుడు కుటుంబ పోషణకై బుధవారం సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో రూ.26 వేలు ఆర్థికసాయం అందజేశారు. 2003-04 విద్యాసంవత్సరంలో ఆర్ కొత్తపల్లి జడ్పీహైస్కూల్ నందు పదవతరగతి పూర్తిచేసుకున్న వీరు తమ మిత్రుడికి అపదరావడంతో ఆర్థికసాయం అందించి అండగా నిలువడం పట్ల గ్రామస్థులు అభినందించారు.

## పాడుబడిన బావిని వాడుకలోకి తీసుకువచ్చిన సర్పంచ్



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రెడ్డివెంగన్న బావి గతంలో చెత్తచెదారంతో పాడుబడిన బావిని సర్పంచ్ శివరాముడు గుర్తించి బావిని అన్నివిధాల శుభ్రపరిచి గ్రామంలోని యువకులు స్విమింగ్‌పూల్‌గా బావిని వాడుకుంటున్న దృశ్యం వెలుగులోకి రావడంతో సర్పంచ్ శివరాముడు చేసిన కృషిఫలితమేనని బావిలో స్విమింగ్‌పూల్‌చేయడానికి అవకాశం వచ్చిందని యువకులు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆళ్లగడ్డ బాలసదనమును సందర్శించిన అధికారులు



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న బాలసదనమును బుధవారం స్త్రీ శిశు సంక్షేమశాఖ నోడల్ అధికారి ఉమ మహేశ్వరి, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి కె శ్రీనివాస్ సందర్శించారు. బాలసదనములో ఉన్నటువంటి పిల్లలతో మాట్లాడి అన్ని రికార్డులను చిల్డ్రన్ హోమ్‌ను తనిఖీచేసి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. వారు సూపరింటెండెంట్ రోజా రాణితో మాట్లాడి అక్కడి అవసరాలను పిల్లల ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 6 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల బాల బాలికలు తల్లిదండ్రులను కోల్పోయి నిరాధారణకు గురైన బాలికలు ఉచిత వసతులతో ఇందులో ప్రవేశానికి అర్హులని అలాంటి బాలికలు జిల్లాలో ఏవరైనా ఉన్నట్లయితే 1098కు ఫోన్‌చేసి తెలపవచ్చన్నారు. నంద్యాలలో ఉన్నటువంటి జిల్లా బాలల సంరక్షణ విభాగం కార్యాలయంను కానీ, సీడీపివో కార్యాలయాన్ని గానీ సంప్రదించాలన్నారు. బాలసదనము పరిశుభ్రత, నిర్వహణ, సదుపాయాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భారతి, సరస్వతి, హరిలక్ష్మి, వేదవతిలు పాల్గొన్నారు.

## నేపాల్లో చిక్కుకున్న వారికోసం ప్రత్యేక కమాండుకంట్రోల్ రూమ్



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవారతప్రతినిధి :** మన దేశానికి, మన రాష్ట్రానికి చెందిన వారు నేపాల్‌లో ఉంటే వారిని ఇండియాకు రప్పించడానికి కలెక్టరు రేట్‌లో ప్రత్యేక కమండు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టరు రాజకుమారి చెప్పారు. ప్రస్తుతము నేపాల్ పరిస్థితులు సరిగా లేనందు వల్ల అక్కడున్న మన విద్యార్థులు లేక ఇతరులు ఎవరైన చిక్కుని ఉంటే వారిని సురక్షితముగా ఇండియాకు రప్పించడాని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు.అందుల వల్ల మన వారి పూర్తి వివరాలు తెలిచేయడానికి కలెక్టరేట్‌లో ప్రత్యేక కమండు కంట్రోల్ ఏర్పాటు చేసి వివరాలు తెలియచేయడానాకి 18514293903 కు ఏర్పాటు చేశామని అమె చెప్పారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి

**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళిక రూపొందించాలని జిల్లా జాయింటు కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియకాన్ఫరెన్స్ హాలులో జిల్లా జాయింటు కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ఆసక్తిరంగాల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలు పెంపొందించి ఉపాధి కల్పించే దిశగా కోర్సులను గుర్తించాలన్నారు. జిల్లాలోని పెద్దపెద్ద పరిశ్రమలను సంప్రదించి వారిఅవసరాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్, జాబ్ మేళాల గురించి చర్చించారు. జిల్లాకు కేటాయించిన టార్గెట్స గడువులోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, జిఎం ఇండస్ట్రీయల్, ఐటిడిఎపిఓ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, సీడాప్ సీడ్ ఆప్ సిబ్బంది. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంస్థ సిబ్బంది, పాల్గొన్నారు.

## బాలల ఆరోగ్యం దేశభవితవ్యం



**రుద్రవరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** నేటి బాలల ఆరోగ్యమే రేపటి దేశ భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని విజ్ఞానవంతులైన పౌరులుగా బాలలు ఎదగడానికి దోహదమవుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.అమర్నాథరెడ్డి అన్నారు. బుధవారం ఆలమూరు గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం4ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న సార్వత్రికవ్యాధి నిరోధక కార్యక్రమం, రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం క్రింద పుట్టిన శిశువు నుంచి 16సంవత్సరాల వరకు క్షయ, పోలియో, కోరింతదగ్గు, ధనుర్వాతం, కామెర్లు, తట్టు, మొదలగు జబ్బులు రాకుండ ప్రతిబుధవారం, ప్రతిశనివారం అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాల్లో టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం క్రింద పిల్లలలో పుట్టుకలతో వచ్చే గ్రహణం, మొర్రి, అంగిట్లో చీలిక, వంకరపాదాలు వంటి లోపాలు చిన్నతనంలో వచ్చే రక్తహీన, రేచీకటి,రికెట్స్, గాయిటర్, తదితర పౌష్టికాహార లోపాలు పసిప్రాయంలో వచ్చే చెవిలో చీము, వాపు వంటి సమస్యలు మార్చు, చర్మవాధులు, వయసుకు తగ్గ శారీరక మానసిక పెరుగుదల లేకపోవడం, అంగవైకల్యం, తదితర లోపాలను ఆదిలోనే గుర్తించి తగు శస్త్రచికిత్సలు, జాగ్రత్తలు తీసుకుంటే చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదుగుతారని, తద్వారా భవిష్యభారతం ఆరోగ్యదాయకంగా ఉంటుందని తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం

**కౌతాళం, సెప్టెంబర్10, ప్రభాతవార్త;**



రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులు ఎం.సంతోష్‌కుమార్ (జంతుశాస్త్ర అధ్యాపకుడు)ని మండలకేంద్రమైన కౌతాళంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సన్మానించారు. ప్రిన్సిపల్ శ్రీరామ్ అధ్యక్షతన కళాశాల బృందం, విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకుడిని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకుడు ఎం.సంతోష్‌కుమార్ సేవలు మరువలేనివన్నారు. ఆయన రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. అలాగే బదిలీపై వెళ్తున్న అధ్యాపకుడు జి.రవికుమార్‌ను సన్మానించారు.

# విషజ్వరాలతో వనుకుతున్న.. గ్రామీణ ప్రాంత ప్రజలు

: ఆనారోగ్యంతో గిరిజన చిన్నారి మృతి
: దోమకాటుతో బెంబెల్తేతున్న ప్రజానీకం
: నామకవాస్తిగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారులు



**ఆత్మకూరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలతో చిన్నపిల్లలు, పెద్దలు, మహిళలు, పెద్దఎత్తున్న ఆనారోగ్యాలతో పట్టణాలలో ప్రవేట్, ప్రభుత్వ వైద్యశాలలు కిటకిటలాడుతునా న్నయి. విష జ్వరలతో వనుకుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన వైద్యసేవలు అందకపోవడంతో గత నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం చెంచు గూడెంలో ఓ చెంచు గిరిజన చిన్నారి ఆనారోగ్యంతో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదే మండల పరిధిలోని కొత్తరామాపురం గ్రామంలో చికెన్‌గున్య రావడంతో నామకవాసి _ వైద్యశిభిరాలు నిర్వహించి సంబందించిన ఆరోగ్యశాఖ అధికారులు చేతులు దులుపు కున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు దోమకాటుతో విషజ్వరాల భారీన పడి ప్రజలు బెంబెల్తెతున్నారు. వీటిని అసరగా తీసుకున్న ఆత్మకూరు పట్టణంలో రక్తపరీక్ష నమునా ల్యాబ్ కేంద్రాలలో వ్యాదులు, విష జ్వరాల పేరుతో అధిక దోపిడి చేస్తున్న తీరుపై పలువురు ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వ, ప్రవేట్ వైద్యశాలలో పాటు ఆర్‌ఎంపి డాక్టర్లు సహితం కిటకిటలాడుతున్నాయి. ప్రాథామిక ఆరోగ్య కేంద్రాలలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన సమయంలో వైద్యాధికారులు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించకపోవడంతోనే గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పట్టణాలకు తరలి వస్తున్నారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యలో ప్రాథామిక ఆరోగ్య కేంద్రాలు సచివాలయ ఏఎన్‌ఎంలు, ప్రజా ఆరోగ్య జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాల్సి ఉంది. విష జ్వరాల బారీన పడకుండా ప్రాధామిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలు చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉంది. అమలాపురం చెంచు గూడెంలో గిరిజన చిన్నారి వ్యాక్సిన్ వికటించి మృతి చెందిదా...!? నల్లమలలో నివశించే చెంచు గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించి వారి ఆరోగ్య జాగ్రత్తలు కాపాడేవిదంగా ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్యశాలను ఏర్పాటు చేసి వారి ఆరోగ్య జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం చెంచు గూడెంలో ఓ గిరిజన చిన్నారికి వ్యాక్సిన్ వికటించి మృతి చెందిందని బందువులు, గ్రామస్తుల మద్య దుమ్ముదూమారం లేచింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం అప్రమతమైన్నట్లు సమాచారం. మృతి చెందిన చిన్నారి విషయాని తెలుసుకున్న ఐటిడిఏ పిఓ అధికారి ఆదేశాల మేరకు మృతి చెందిన చిన్నారి కుటుంబాని ఓదార్చిన్నట్లు మరో సమాచారం.
ఈ విషయంపై బైర్లూటి ప్రాథామిక వైద్యాధికారి పవన్‌కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... అమలాపురం చెంచు గూడెంలో గిరిజన చిన్నారికి వ్యాక్సిన్ వికటించి ఎలాంటి ప్రమాదం జరగలేదని వివరించారు. ఆనారోగ్యంతో ఆ చిన్నారి మృతి చెందింది తప్ప ఈ చిన్నారితో పాటు మరో ఇద్దరికి వ్యాక్సిన్ వేయడం జరిగిందని బుదవారం ప్రభాతవార్తతో చరవాణి ద్వార వైద్యులు పవన్ కుమార్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో ఉచిత వైద్యశిభిరాలు నిర్వహించి సరైన మందులు, రక్తపరీక్షలు నిర్వహించే విదంగా ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు.

# ఉచిత బస్సు ప్రయాణం ఆటో కార్మికుల జీవనోపాధి కరువు: ఎఐటియుసి




**కర్నూలు సెప్టెంబర్ 10 : ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 15వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునేప్ప ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు ఈరోజు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర ముఖ్య ల సమావేశం జరిగినది ఈ సమావేశానికి ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి అధ్యక్ష వహించారు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునేప్ప ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికులు ఆదాయం లేక ఆటో కార్మికులు కుటుంబాన్ని పోషించుకోవడం చాలా ఇబ్బందులు గురవుతున్నారు అందుకే ఆటో కార్మికులకు జీవన ఉపాధి కింద నెలకు 5, 000. రూపాయల చొప్పున సంవత్సరానికి 60 .వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు కూటమిచ్చిన హామీని అమలు చేయాలని వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి. 15000 రూపాయలు ఇచ్చి ఆటో కార్మికులను ఆదుకుంటామని చంద్ర బాబునాయుడు గారు హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు ఆటో కార్మికులకు వాహన మిత్రం డబ్బులు 15000 రూపాయలు. ఇవ్వలేదు కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21, 31 రద్దు చేసి కార్మికులను ఆదుకోవాలని అదే విధంగా ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన ఫిట్నెస్ డ్రైవింగ్ లైసెన్స్ లు అనుమతులను రద్దుచేసి ప్రభుత్వము ఆధ్వర్యంలో లైసెన్సులను ఫిట్నెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వారికి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక పిల్లలకు ఉచిత విద్యను అందించాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆటోనగర్ ఏర్పాటు చేసి సొంత స్థలాలు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి కార్మికులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చేశారు ఈనెల 15వ తేదీన కర్నూలు కలెక్టరేట్ ముందు జరిగే. ఆటో కార్మికులు ధర్నాని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ జి చంద్రశేఖర్. డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ రాము. నగర నాయకులు నాగరాజ్ జయరాంరెడ్డి పాల్గొన్నారు.

# ఇమామ్, మోజాంలకు గౌరవ వేతనాలు విడుదల చేయాలి.



**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 10. ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని ఇమామ్, మోజాంలకు గౌరవ వేతనం మంజూరు చేయాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ఇమామ్, మోజాంలకు 9 నెలల నుండి టీడీపీ ప్రభుత్వంలో గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని గత ప్రభుత్వంలో ప్రతినెల వారి అకౌంటులో జమ అయ్యేవని వారికి ప్రతి నెల వేతనాలు అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆదేశాలు ఇచ్చి వారి నిధులు విడుదల చేయాలని తెలియజేశారు. అలాగే ఉర్దూ యూనివర్సిటీ భవనం శిథిలావస్థకు చేరిందని గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు భవనానికి శంకుస్థాపన చేశారని అది నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు చొరవ తీసుకొని భవనాన్ని పూర్తి చేయాలని ఖాజా హుస్సేన్ గారు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి వశీభాష, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై మొదలగు వారు పాల్గొన్నారు.

# సూపర్డెంట్ కలసిన ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు రఘు బాబు



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ పది ప్రభాతవార్త :**
ఈరోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూలు సూపర్డెంట్ కె వెంకటేశ్వర్లు అడిషనల్ డి ఎమ్ఈ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారిని ఏపీ హంస కర్నూలు జిల్లా అధ్యక్షులు రఘు బాబు మరియు జిల్లా కార్యదర్శి సయ్యద్ షఫీ వారి కార్యవర్గంతో పాటు గౌరవపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది. అదేవిధంగా కర్నూలు జనరల్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి చర్చించడం జరిగింది. అందుకు వారు సమస్యలపై వెంటనే స్పందించి సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు , ఏపీ హంస జిల్లా ప్రచార కార్యదర్శి నాగన్న కర్నూలు తాలూకా కార్యదర్శి చక్రధర్ , తాలూకా నాయకులు మంజునాథ్ , సంపత్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల భాధతో రైతు ఆత్మహాత్య

**తుగ్గలి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:**



అప్పుల భాధతో రైతు ఆత్మహాత్య చేసుకున్న సంఘటన తుగ్గలి మండలం చిన్న జొన్నగిరి గ్రామంలో చోటుచేసుకుంది. జొన్నగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం చిన్న జొన్నగిరి గ్రామానికి చెందిన చెట్నంపల్లి శ్రీనువాసులు(50) అప్పుల భాధ తాళలేక విషగుళికలు మింగి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కొంత కాలంగా మృతుడు తన 3 ఎకరాల పొలంతో పాటు మరో 5 ఎకరాలను కౌలుకు తీసుకొని పంట సాగగు చేస్తుండే వాడని తెలిపారు. పంటల సాగుకు సుమాఆరు రూ.12 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగిందని, వేసిన పంటలు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయాడు. పెట్టుబడి కోసం చేసిన అప్పులు తలకు మించిన భారం కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని.. మృతుడి భార్య మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# అందుబాటులో లేని విధ్యుత్ అధికారులు




**పత్తికొండ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:**
నియోజకవర్గమైన పత్తికొండ విధ్యుత్ కార్యాలయంలో పని వేళలలో ఒక్క అధికారి లేక పోవడంతో వివిధ సమస్యలు తెలిపేందుకు వచ్చిన విధ్యుత్ వినియోగదారులకు అధికారులు లేక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని హోసూరను గ్రామంలో మంగళవారం ఓ రైతులకు చెందిన ఎద్దు అధికారుల నిర్లక్ష్య వైకరి వల్ల విధ్యుత్‌తీగ తగిలి మృతి చెందింది. ఈ విషయం తెలిపేందుకు భాధితుడు విధ్యుత్ కార్యాలయంలో తెలిపేందుకు వస్తే అక్కడ అధికారులు లేక పోవడంతో వారు భాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఖరీప్‌లో తగ్గిన మిరప.. పెరిగిన మొక్క జొన్న

: బారీగా పడి పోయిన కంది,పత్తి సాగు



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :**
కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో మిరుప పంట సాగు బారీ తగ్గి మొక్కజొన్న పంటసాగుపై రైతులు అసక్తికనబరచారని ఎడిఎ సుదాకరు చెప్పారు. బుదవారము ప్రబాతవార్తతో అయన మాట్లాడుతూ కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో గతంలో బారీగా మిరప, పత్తి కంది సాగు చేసే వారిన గత ఏడాది సరైన గిట్టుబాటు దర లబించక పోవడము అలాగే పంట దిగుబడి కూడా చాలా వరకు తగ్గిపోవడము ఈ ఏడాది రైతులు దానిపై అనాసక్తి కనబరచారని ఎడిఎ చెప్పారు. అదే సమయంలో మొక్క జొన్న బారీ స్థాయిలో సాగు చేశారని చెప్పారు.ఇప్పటి వరకు ఖరీస్‌లో 61540 ఎకరాలకు గాను 39462 ఎకరాలు రైతులు ఖరీప్‌లో సాగు చేశారని చెప్పారు.అందులో బాగంగాకోవెలకుంట్ల మండలంలోని 8603 ఎకరాలకు గాను నేటి వరకు 6538 ఎకరాలు సాగు చేశారన్నారు.అలాగే దొర్నిపాడు మండలంలో 8954 ఎకరాలకు గాను 5711ఎకరాలు సాగు అయిందన్నారు. ఉయ్యాలవాడ మండలంలో 7119ఎకరాలకు గాను 3698 ఎకరాఉల సాగు అయిందన్నారు. సంజామల మండలంలో 11639 గాను 7563 ఎకరాల వరకు విత్తనాలు వేవారన్నారు. కొలిమిగుండ్ల మండలంలో 6079ఎకరాలకు గాను నేటి వరకు 2831ఎకరాలు సాగు చేశారన్నారు. అలాగే అవుకు మండలంలో19147ఎకరాలకు గాను నేటి వరకు 12651ఎకరాలు సాగు అయిందన్నారు. అలాగే సబ్ డివిజన్‌లో సాగు చేసిన పంటలో ప్రదానమైన పంటలు వరి 23782 ఎకరాలకు గాను నేటి వరకు 1602 ఎకరాలు సాగు గాను ఇంకా ఈవారంలో పెరుగుతుందనిచెప్పారు. అలాగే సబ్ డివిజన్‌లో మొకర్క జొన్న 4337 ఎకరాలు సాగు కావల్సి ఉండగ ఈ ఏడాది ఘనసీయంగా 12032 ఎకరాల్లో రైతులు సాగు చేశారని చెప్పారు. అలాగే మినము 4672గాను 5067 ఎకరాలు సాగు చేశారని ఈ పంట కూడా అదికముగా రైతులు అసక్తి చూపి అదిక మొత్తంలో సాగు చేవారన్నారు. పత్తి పంట పూర్తిగా తగ్గిందని అయన చెప్పారు. అందులోబాగంగా 6197 ఎకరాలుకు గాను నేటి వరకు కేవలము 14.5 ఎకరాలు మాత్రము సాగు చేశారని చెప్పారు. ఇక మిరప విషయానికి వస్తే రైతులుపూర్తిగ మిరప పంటపై అసక్తి కనబరచలేదన్నారు. అందులో బాంగా 12852 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా కేవలము 1072 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారని చెప్పారు. అలాగే కంది పంట 4252ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా 1672 ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారని చెప్పారు., అలాగే యూరియా కొరత లేదని రైతుకలు అందరిక యూరియా సరిపడినంత అందిస్తున్నామని చెప్పారు అయితే రైతులు యూరియా ఇక రాదేమో అనే అనుమానముతో రబీకి కూడా ఇప్పడే కొనుగోలు చేస్తున్నారని అది మంచి పద్దత్తి కాదు రబీకీ కావల్సినంత యూరియా కూడా ప్రభుత్వం నుండి అందిస్తామని ఎడిఎ సుదాకరు స్పష్టము చేశారు.

# శిల్పాసేవాసమితి సేవలను రాజకీయంగా అడ్డుకోవడం సరికాదు

: శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాలనియోజకవర్గంలో శిల్పా కుటుంబం దశాబ్దానికి పైగా శిల్ప సేవాసమితి ద్వారా శిల్పా మినరల్‌వాటర్, శిల్ప సహకార సూపర్‌మార్కెట్, శిల్ప మహిళా సహకారబ్యాంక్, శిల్పా స్కిల్ డెవలప్‌మెంట్ వివిధసేవాకార్యక్రమాలను నిర్వహించడం తెలిసిందే. ఐతే నాటి నుంచి నేటివరకు వివిధ పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా శిల్పా సేవాసమితి కార్యక్రమాలను అడ్డుకోలేదు. కూటమిప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి శిల్పా సేవాసమితి కార్యక్రమాలను నిలిపివేయాలని, ఖాళీ చేయాలని ఒత్తిడితెస్తూ కేవలం రాజకీయ దురుద్దేశంతో కక్షసాధింపు చర్యలకు మంత్రి ఫరూక్ పాల్పడుతున్నారని, రాజకీయంగా శిల్పా సేవాసమితి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదని, ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని మాజీ ఎంఎల్‌ఏ శిల్పరవిచంద్రకిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార బ్యాంక్ ద్వారా 138 మంది మహిళలకు రూ.21లక్షల 84వేల విలువగల చెక్కులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ శిల్పా కుటుంబాన్నిరాజకీయంగా అడ్డుకోవాలంటే రాజకీయంగా అడ్డుకోవాలే తప్ప శిల్పాసేవాసమితి ప్రజలకు చేస్తున్న నిస్వార్ధపూరితసేవలను అడ్డుకోవడం సరికాదన్నారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మంత్రి ఫరూక్ తరహాలో స్థలాలు ఆస్తులు లేవు కాబట్టే ప్రభుత్వానికి సంబంధించిన మార్కెట్‌యార్డు కాంప్లెక్సులలో ప్రభుత్వ నిబంధనలకు లోబడ బాడుగలు చెల్లిస్తూ సేవలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే గతంలో ఉన్న ప్రభుత్వాలు నాటి ప్రజాప్రతినిదులు తమసేవలను ఎన్నడు అడ్డుకోలేదని, నేడు మంత్రి ఫరూక్ కక్షపూరితంగా, రాజకీయ దురుద్దేశంతో శిల్పాసేవాసమితి ద్వారా చేవడుతున్న సేవా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగా ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో వైఎస్ఆర్ కళ్యాణమండపం ఖాళీ చేయించాలని, శిల్ప మహిళా సహకారబ్యాంక్, శిల్పా సహకార సూపర్ మార్కెట్‌లను ఖాళీచేయమని ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. తాము ప్రజలకు సేవలు అందించడానికి మాత్రమే ఈ కార్యక్రమాలు చేస్తున్నామని, ఇందులో ఎటువంటి లాభాపేక్ష లేదని స్పష్టం చేశారు. దేవుని, ప్రజల ఆశీర్వాదాలు శిల్పాకుటుంబంపై ఉన్నంతకాలం నంద్యాల ప్రజలకు తాము సేవలను అందిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఈ సేవాకార్యక్రమాలను అడ్డుకుని నిలిపివేయడం ద్వారా శిల్పా కుటుంబానికి ఎటువంటినష్టం రాదన్నారు. కేవలంపేద ప్రజలకు మాత్రమే నష్టం వాటిల్లుతుందన్నారు. మంత్రి ఫరూక్ చేతనైతే సేవాకార్యక్రమాలను తమ కంటె అనేకరెట్లు చేయాలని, తాము చేస్తున్న సేవలను అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు కాంప్లెక్సులు శిథిలావస్థలో నిరూపయోగంగా ఉన్న వాటిని శిల్పాసేవాసిమితి నిబంధనల మేరకు వాటికి బాడుగలు చెల్లిస్తూ తమ సొంతనిధులతో కాంప్లెక్సులను మరమ్మత్తులు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. శిల్పామినరల్ వాటర్‌ప్లాంట్లను నియోజకవర్గంలో సుమారు 40కిపైగా ఏర్పాటుచేసి ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందిస్తూ ఆరోగ్యాన్ని రక్షిస్తున్నామని తెలిపారు. మహిళా సహకారబ్యాంకు ద్వారా పేద, నిరుపేద మహిళలకు ఆర్థికభరోసాను కల్పిస్తూ వారి కాళ్లపై వారు నిలబడేటట్లు కుటుంబానికి ఆసరాగా ఉండే విధంగా అతి తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తున్నామని శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకారబ్యాంకు డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీచింతలాముని నల్లారెడ్డి స్వామి

– 12నుంచి 16 వరకు గోనెగండ్లలో చింతలాముని నల్లారెడ్డి దశిమి మహోత్సవం

**గోనెగండ్ల,సెప్టెంబరు,10,ప్రభాతవార్త**
కొలిచేవారికి కొంగుబంగారంగా,భక్తుల కొర్కెలు తీర్చే కలియుగదైవంగా చింతలాముని నల్లారెడ్డి స్వాముల వారిని భక్తులు నమ్ముతారు.భద్రపద మాసంలో ఆదోని డివిజన్‌లో అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశిమి ఉత్సవానికి ప్రత్యేకత ఉంది.ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. ఇప్పటికే స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించారు.దశిమి మహోత్సవం ఈనెల 12నుంచి 16 వతేది వరకు జరుగును. 12 వ తేదిన రాత్రి 2 గంటలకు పల్లకి సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది దశిమి ఉత్సవం జరుగును.14 వతేదిన సాంస్కృతిక కార్యక్రమాలు,15వ తేదిన పారువేట ఉత్సవం,16వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామి వారి దశిమి ఉత్సవం ముగుస్తుంది.

**– స్వామి వారి జీవిత చరిత్ర :**
పువ్వు పుట్టగానే పరిమళించినట్లు స్వామి వారి జనన ప్రత్యేకత భక్తులకు అనుపించింది. మందకల్లులో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి జాతర జరుగుతుంది. స్వామి వారి తేరు ప్రారంభోత్సం జరుగుతుంది. ఆ సమయంలో చింతలాముని స్వామి కోటి మునుల వరప్రసాదంగా కన్యకు జన్మించారు.దీంతో వెంకటేశ్వరస్వామి వారి రథం ముందుకు సాగలేదు.వందల మంది లాగినప్పటికి రథం ముందుకు కదలలేదు. ఆ సంఘటనతో భక్తులు ఆందోళన చెందారు.ఆదే సమయంలో స్వామి వారు భక్తుల మనస్సులో చేరి చింతల వనంలో కోటి మునుల జ్యోతిగా చింతలాముని స్వామి జన్మించారు.ఆ పిల్లాడిని తీసుకువచ్చి రథం పై పడుకోపెట్టరు అప్పుడు రథం కదులుతుందిని





చెప్పారు.దీంతో భక్తులు ఆదే విధంగా చేశారు.రథం కదిలించి ఉత్సవం సాగింది.చింతలాముని చిన్న వయస్సులోనే దైవచింతనతో దేశసంచారం ప్రారంభించారు.ఏపీ,తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక, తదితర ప్రాంతాలలో సంచరించి దైవత్వానికి ఉన్న గొప్పతనాన్ని చాటారు. ఆయన స్వస్థలం తంగడదోన, పుట్టింది మందకల్లు,నివసించినది గోనెగండ్ల తెలుస్తుంది.అందుచేతనే ప్రతి చోట చింతలాముని స్వామి దేవాలయం ఉన్నచోట నల్లారెడ్డి స్వామి కూడా కొలువై ఉంటాడని దేవాలయ ఫీఠాధిపతులు తెలుపుతున్నారు.తనువుతోనే స్వర్గానికి వెళ్లారని పురాణాలు చెపుతున్నాయి. చింతలాముని, నల్లారెడ్డి స్వాములు ఇద్దరు గురుశిష్యులు వారు చిన్న నాటి నుంచి చూపిన మహిమలను ఈ ప్రాంతవాసులు కథలుగా చెప్పుకుంటారు.

**–పాడి పంటలకు తెలిపే ఆశ్వం నడక:**
స్వామి వారి ఆశ్వసేన ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. ఆశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. దేవాలయ పీఠధిపతులు స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో పూజలు చేశారు.అనంతరం రాత్రి 2గంటలకు ఓబులేసు స్వామి దేవాలయం నుంచి ఆశ్వాని న్న మేళతాళలతో ఊరేగిస్తు చింతాలముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంది.ఆ దారిలో భక్తులు ఆశ్వానికి పళ్లు,పూలు సమర్పిస్తారు. ఆశ్వం కదిలే కదలికలను బట్టి ఆ ఎడాది పాడి పంటలు ఉంటాయాని భక్తులు నమ్మకం

**–భక్తులకు ప్రత్యేక సదుపాయాలు**
ఏపీ నుంచే కకా కర్ణాటక ,తెలంగాణ,మహారాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరవుతారు. కావున వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయ నిర్వాహకులు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు.ఉచిత భోజన సౌకర్యం,రాత్రి బస కార్యక్రమాలు చేపట్టారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ విజయభాస్కర్ ప్రత్యేక బందోబస్తు నిర్వహిసు_్తన్నారు.



# మొండి బకాయిదారులపై.. ఉదాసీనతను సహించము



**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 10. ప్రభాతవార్త.**
ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల బకాయిలను రాబట్టాలి .. నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశం నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలకు సంబంధించి ఉన్న మొండి బకాయిల వసూళ్ల విషయంలో ఎలాంటి ఉదాసీనతను సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పన్ను వసూళ్లపై రెవెన్యూ, ఇంజనీరింగ్, నోడల్ అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను బకాయిలు దాదాపు రూ.93 కోట్లు ఉన్నాయని, అందులో టాప్100 బకాయిదారుల నుండి రూ.12.76 కోట్లు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. తాగునీటి కొళాయి చార్జీల బకాయిలు మొత్తం రూ.21 కోట్లు ఉండగా, టాప్100 బకాయిదారులే రూ.7 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. నోడల్ అధికారుల నేతృత్వంలో డీఈఈ, ఏఈ, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులు సమన్వయంతో, వారివారీ పరిధిలో టాప్100 మొండి బకాయిదారులపై ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నగర వ్యాప్తంగా టాప్100 బకాయిల వసూళ్లకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, గత ఆర్థిక సంవత్సరంలో తాగునీటి కొళాయి చార్జీలను 95 వసూలు చేసిన 115 అమినిటీస్ కార్యదర్శిని కమిషనర్ అభినందించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** ఆదోని రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త. ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ జర్నలిస్టు యూనియన్ ఏడి జెయు నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది ఎన్నికలో గౌరవ అధ్యక్షులు టీ. ఈరన్న అధ్యక్షులు మగ్దూం భాష ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ ఉపాధ్యక్షులు నర్సప్ప వై ఎండి గౌస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాయింట్ సెక్రెటరీ రవీంధ్ర గౌడ్ ట్రెజరర్ గౌస్ మహమ్మద్ వి ఫైవ్ నాగరాజ్ గౌరవ సలహాదారుడు దేవిడ్ గౌరవ ఉపాధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉండి జర్నలిస్టు సమస్యలపై పోరాడుతామని కొనియాడారు

# ఆత్య పాత్య పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

**పాణ్యం సెప్టెంబర్ 10. ప్రభాతవార్త :**



విజయానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆత్య పాత్య పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జట్టు జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించి ఆటలలో తమ విద్యార్థులు ముందుండేటట్లు చేసిన వ్యాయామ ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు కూడా విద్యార్థి జీవితంలో భాగం కావాలని అన్నారు శారీరక పెరుగుదలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

– జిల్లా మలేరియా అధికారి



**బేతంచెర్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ఎడతెరిపిలేని వర్షాలతో ఏర్పడే పారిశుద్ధ్యం వల్ల ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్‌రావు వైద్యసిబ్బందికి నగర పంచాయితీ సిబ్బందికి సూచించారు. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడంపై నగరపంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ అధ్యక్షతన బుధవారం నగరపంచాయితీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. మలేరియా వ్యాధి నాలుగు రకాలుగా వస్తుందని అయితే అందులో రెండురకాల మలేరియా జ్వరాలు మన ప్రాంతంలో ప్రబలుతాయని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్‌రావు సూచించారు. వీటికి పూర్తిగా వైద్యపరీక్షలు నిర్వహించి తగిన సమయం వరకు చికిత్సలు అందించాలని సూచించారు. పూర్తిగా వ్యాధిరహితులయ్యారని నిర్ధారించేంతవరకు పరీక్షలు నిర్వహిస్తునే ఉండాలని సూచించారు. అలాగే డెంగ్యూ వ్యాధిపట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వారి చుట్టు ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమలు ఉత్పత్తి కాకుండా నివారించేలాగున అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత_్తంగా ఉంటూ ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైద్యులు, నగర పంచాయితీ సిబ్బంది,ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.